
హైదరాబాద్ వార్త


# హన్‌మాన్ జయంతి శోభయాత్రకు భారీ బందోబస్తు

-కమిషనర్ సి.వి.ఆనంద్



శోభయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించేందు జీప్‌లో వెళ్తున్న కమిషనర్ సి.వి.ఆనంద్.నిర్వాహకులు



**గోషామహల్,ఏప్రిల్ 9(ప్రభాతవార్త):** హన్‌మాన్ జయంతి సందర్భంగా ఈనెల 12వ తేదిన జరిగే హన్‌మాన్ శోభయాత్రపై నిర్వాహకులతోపాటు వివిధ విభాగాల అధికారులతో కలిసి సమన్వయం సమావేశాన్ని కోఠి మెడికల్‌హాల్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ సమావేశంలో కమీషనర్ సి.వి ఆనంద్ మాట్లాడుతూ నగర పోలీస్‌కమీషనరేట్ నుంచి 150, సైబరాబాద్,రాచకొండ కమీషనరేట్లనుంచి 46 విజయయాత్రలు వస్తున్నాయన్నారు.అన్నిప్రధాన వీరహన్మాన్ విజయయాత్రలో కలిసి ముందు వెళ్లేందుకుగాను కృషి చేయాలన్నారు,సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని,రెచ్చగొట్టే పోస్టులు,పేక్‌మెసెజ్‌లు చేయవద్దన్నారు.తర్వాత పరిణమాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పోలీసులు ఉంటారని,అందుకు నిర్వాహకులు వ్యాలంటీర్లను అధిక సంఖ్యలో పెట్టుకోవాలన్నారు. సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.శోభయాత్ర సమయంలో నిర్వాహకులు ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.నిర్వాహకులు విగ్రహాల ఎత్తులో ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు.యాత్ర జరిగే సమయంలో రైల్వేబ్రిడ్జిలు ఉన్నాయని వాటి ఎత్తు విగ్రహాలు పెట్టవద్దన్నారు.డిజె సిస్టిమ్‌లను ఉపయోగించకుండా ఉండటం వలన ప్రజలు, భక్తుల ఆరోగ్యానికి మేలు చేసినట్లు అవుతుందన్నారు.వాటిని వాడకపోవడం మంచిదన్నారు. భక్తి గీతాలను పెట్టుకుని శోభయాత్ర నిర్వాహించుకోవాలని సూచించారు.జిహెచ్‌ఎంసి, జలమండలి,ట్రాన్స్‌కో,అగ్నిమాపక దళం విభాగం కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్ని వాహనాలు ఉపయెగిస్తారో స్థానిక పోలీసులకు చెప్పాలన్నారు. టస్క్ వాహనాలు పెట్టుకుని ఇబ్బంది పడవద్దన్నారు.పోలీసుల అనుమతి లేకుండా డోన్ కెమెరాలను వినియోగించవద్దన్నారు. ఈసమావేశంలో అడిషనల్ కమీషనర్‌విక్రమ్‌సింగ్‌మాన్,ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయల్ డేవిస్,జిహెచ్‌ఎంసి అడిషనల్ కమీషనర్ రఘుప్రసాద్,జోనల్ కమీషనర్ రవికిరణ్,రాజశేఖర్, మనోహర్‌బాబు, వెంకటే,బి.నర్సింహమూర్తి,విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు శివరాములు,విహెచ్‌పి అధికార ప్రతినిధి రవినూతల శశధర్,భజరంగ్‌దళ్ ప్రతినిధులు రాములు,అఖిల్,ఈస్ట్‌జోన్ డిసిపిబాలస్వామి, అదనపు డిసిపి నర్సయ్య,రాచకొండ,సైబరాబాద్ డిసిపిలు,ఎసిపిలు,స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందం స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం గౌలిగూడ రామమందిరానికిచేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్ ను సన్మానించారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుంచి శోభయాత్ర జరిగే రూట్ ప్రాంతాన్ని పరిశీలించేందుకుగా సమన్వయ కమిటితో పాటు నిర్వాహకులతో కలిసి బయలు దేరారు.

# అంగన్వాడి కేంద్రాల్లో హాజరు శాతం పెరగాలి

-సిడిపిఓలు, సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి

-సరిగా పనిచేయని టీచర్లకు మెమోలు జారీ చేయాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



పోషనపక్షం గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి,సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు,డిఐవో డా.శ్రీధర్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించడంతో పాటు అంగన్వాడి కేంద్రాల పై నమ్మకం కలిగేలా అంగన్వాడి టీచర్లు పనిచేసి హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలపై సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు అత్యధికంగా పిల్లలు హాజరయ్యేలా చూడడంతో పాటు వారికి పోషక విలువలు ఉన్న ఆహారం, మెరుగైన సేవలు అందించి అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా చూడాలని, హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. లక్ష్యం మేరకు ప్రతి సూపర్వైజర్ నెలకు 15 సెంటర్లను, సిడిపిఓ 10 సెంటర్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పిల్లలు, గర్భిణీలు వచ్చేలా చూడాలని, కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం తక్కువగా ఉన్న అంగన్వాడి టీచర్లు తమ పనితీరులు మెరుగుపరుచుకోవాలని కేంద్రాలకు వచ్చే పిల్లల్లో ఆరోగ్యరీత్యా నాణ్యమైన పోషక విలువల గల ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ప్రతి సెగ్మెంట్ క్రింది నుండి ఐదవ స్థానంలో ఉన్న అంగన్వాడి టీచర్లకు మెమోలు జారీ చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలపై నమ్మకం కలిగేలా పనిచేసి హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లా గా తీర్చిదిద్దాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాతో పాటు మరికొన్ని అంగన్వాడీలలో పిల్లల హాజరు శాతం పెంచాలని లేనియెడల సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు వచ్చిన ఫోక్సో కేసులకు సంబంధించి ఇంకా ఎంత చెల్లించవలసి ఉన్నదని కలెక్టర్ తెలుసుకున్నారు. హైదరాబాద్ జిల్లాలోని సీసీఐ, శిశు విహార్, అన్ని అంగన్వాడి కేంద్రాలలోని 05 సంవత్సరాలలోపు పిల్లలకు ఆర్ బి ఎస్ కే వైద్యులచే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆరోగ్యరీత్యా వివిధ రకాల టీకాలు అందించాలని అలాగే పుట్టుక లోపాలు, ఎదుగుదల లోపాలు, అనుకున్న దాని కంటే ఎక్కువ బరువుతో పాటు వివిధ సమస్యలతో బాధ పడుతున్న వారికి గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. స్లామ్‌ఏరియాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అల్పాహారం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో నివేదికలను ఆన్లైన్ ద్వారా పంపాలని సూచించారు.

ఈ సందర్భంగా పోషణ పక్షం గోడపత్రికను ఆవిష్కరించి పోషణ పక్షం వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.డిడబ్ల్యూ వో అక్కేశ్వరరావు, డిఐఓ డాక్టర్ శ్రీధర్, సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా ,డిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

-యువతిని కాపాడిన సిబ్బందికి అభినందించిన కమిషనర్ రంగనాథ్



కమిషనర్ రంగనాథ్‌లో హైడ్రా, డిఆర్ఎఫ్ సిబ్బంది

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** హైడ్రా,డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిఆర్ఎఫ్)ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ సూచించారు. ప్రమాదం ఎలా వస్తుందో తెలియని పరిస్థితుల్లో డీఆర్ఎఫ్ బృందాల అప్రమత్తతతో కొంతమేర నష్టాన్ని తగ్గించగలమన్నారు. మంగళవారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువతిని కాపాడిన హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది మార్షల్ ఫకృద్దీన్, డీఆర్ఎఫ్ సహాయక సిబ్బంది ఎ. రమేష్, ఎన్. శ్రీనివాస్, ఎండీ ఇమాముద్దీన్, కె. కార్తీక్ కుమార్‌లను కమిషనర్ అభినందించారు. సాగర్‌లోకి దిగడానికి కూడా వీలు లేని చోట తాళ్ల సాయంతో యువతిని సురక్షితంగా కాపాడారన్నారు. గురువారం భారీ వర్షం కురవగా ఒక్కసారిగా వచ్చిన వరదతో మూసీ నదిలో చిక్కుకున్న ఇద్దరిని కాపాడిన డీఆర్ ఎఫ్ సిబ్బందిని కూడా కమిషనర్ అభినందించారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ మరో ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 6వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా.. ఎమ్మెల్యే రాజాసింగ్ డీజే వినియోగించినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు మంగళ్‌హాట్ పోలీసులు పేర్కొన్నారు.డీజే సౌండ్స్ పరిమితికి మించి హై వాల్యూంలో పెట్టారని పోలీసులు తెలిపారు. ఇందుకోసం కనీసం పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ఇక శోభాయాత్ర సందర్భంగా పోలీసులను ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు అసభ్య పదజాలంతో దూషించారని గుర్తు చేశారు. ఎఫ్ఐఆర్‌లో రాజాసింగ్‌తో పాటు మాజీ మంత్రి ఆనంద్ సింగ్, భగవంత్ రావు పేర్లు నమోదు అయ్యాయి. నిర్వాహకులు ధ్వని నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారని, దీనివల్ల ప్రజలకు అంతరాయం ఏర్పడిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు

## లంబాడ ఎమ్మెల్యేకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

-సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్



రిలే నిరాహార దీక్షనుద్దేసించి ప్రసంగిస్తున్న కొర్ర మోతిలాల్ నాయక్

**ధర్నాచౌక్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** అగ్రకుల ఆధిపత్యంలో ఇంకా నలిగిపోతున్న లంబాడాలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి, గుర్తింపునివ్వాలని సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో సామాజిక పరంగా లంబాడలకు మంత్రి వర్గంలో స్థానంకై కాంగ్రెస్ ప్రభుత్వంపై లబాడీల లడాయి పేరుతో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షనుద్దేసించి మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది లంబాడ ఓటర్లు ఉన్నారని, అటువంటి లంబాడాలను ప్రభుత్వం విస్మరిస్తే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మా తడాకా చూపిస్తామని హెచ్చరించారు. గెలుపు ఓటములు ప్రభావితం చేయగల సత్తా ఉన్న లంబాడాలు మొదటి నుంచి కాంగ్రెస్‌కు విధేయులుగా ఉండి, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిల పిలుపుమేరకు కాంగ్రెస్‌కు ఓటువేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటంలో భాగస్వాములు అయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో లంబాడ సామాజిక వర్గానికి భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ డీజీ డి.టి.నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్, సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చందులాల్ నాయక్, గణేష్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్‌టైం అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అప్‌గ్రేడ్ చేయాలి

-నల్లబ్యాడ్జీలతో నిరసన



ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నల్లబాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న పార్ట్‌టైం టీచర్లు

**తార్నాక, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం,నిజాం కళాశాల,సికింద్రాబాద్ పీజీ కళాశాల,యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలు,ఆర్ట్స్ కళాశాల మరియు సైన్స్ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను వెంటనే అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ గా అప్‌గ్రేడ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో 21లో పార్ట్ టైం అధ్యాపకుల సర్వీస్ కు సంబంధించిన సవరణ చేయా లని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్ట్ టైం అధ్యాపకులు 15వ తేదీ నుంచి విధులు బహిష్కరించి ఉద్యమంలో పాల్గొననున్నామని పేర్కొన్నారు.






# నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా..!

-తక్షణమే కనెక్షన్ కట్

..మోటర్ సీజ్

- 15 నుంచి లైన్ల వారిగా స్పెషల్ డ్రైవ్

-సప్లై సమయంలో ముమ్మరంగా తనిఖీలు

-రంగంలోకి లైన్ మెన్ నుంచి ఎండి వరకు



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** నల్లాల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడితే కఠిన చర్యలు తీసుకునేందుకు జలమండలి అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని వృధా చేయోద్దని విజ్ఞప్తి చేస్తూనే నల్లాకు మోటార్లు బిగించి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. మోటార్లతో నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారు దీంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వేసవిలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండేందుకు సాధ్యమైన అన్ని మార్గాలపై జలమండలిదృష్టి సారించింది. కొందరు వినియోగదారుల తీరుతో లో ప్రెషర్‌తో నీటి సరఫరా సమస్య ఉత్పన్నం కావడాన్ని జలమండలి సీరియస్‌గా పరిగణించింది. నల్లాకు అక్రమంగా మోటర్లు బిగించే కనెక్షన్ దారులపై కొరఢా ఝులింపించనున్నారు. ఈమేరకు బుధవారం తాగునీటి సరఫరాపై జలమండలి ఎండి అశోక్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమండలి ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తుందని, నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు.

### లోప్రెషర్‌పై ఫిర్యాదులు..

నల్లాలకు మోటర్లు బిగిస్తుండటంతో లో-ప్రెషర్‌తో కూడిన నీరు సరఫరా అవుతుండటంతో మెట్రో కస్టమర్ సెంటర్(ఎంసిసి)కు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఎప్పటి మాదిరిగానే నల్లా నీటి విడుదలలో సమయ పాలనా పాటిస్తున్నా లోప్రెషర్ ఫిర్యాదుల తాకిడి పెరగడంతో ఇటీవల వాస్తవ పరిస్థితిపై థర్డ్ పార్టీ ద్వారా జలమండలి ఆరా తీసింది. నీటి సరఫరా సమయంలో నల్లాలకు మోటర్లు బిగిస్తున్నట్లు గుర్తించింది. నీటి ప్రెషర్ కోసం కోసం వినియోగించే సాధారణ మోటర్లతోపాటు తాజాగా మార్కెట్‌లో వచ్చిన ఆటోమెటిక్ మెటర్ల కూడా వినియోగిస్తుండటంతో హై స్పీడ్ ప్రెషర్ పెరిగి దిగువ, చివరి కనెక్షన్‌దారులకు నీటిసరఫరా తక్కువగా ఉన్నట్లు బయటపడింది.

### నాలుగు దశలుగా తనిఖీలు

వేసవిలో మోటర్ ఫ్రీ టాప్ వాటర్ లక్ష్యంగా నాలుగు దశల తనిఖీలకు జలమండలి సిద్ధమైంది. ఈ నెల 15 నుంచి వాటర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి నల్లానీటి సరఫరా సమయంలో లైన్‌మెన్ నుంచి ఎండి వరకు పర్యటించి తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది. మొదటిదశలో లైన్‌మెన్లు వాటర్ వాల్వ్ తిప్పగానే సరఫరా చేసే లైన్లలో కనెక్షన్ టూ కనెక్షన్ పరిశీలించి వాటర్ ప్రెషర్, మోటర్ల వినియోగాన్ని గుర్తిస్తారు. రెండో దశలో మరుసటిరోజు (రోజు విడిచి రోజు) సెక్షన్ మేనేజర్ అదే లైన్‌లో నల్లా నీటిసరఫరా మోటర్ల వినియోగాన్ని గుర్తించి నల్లాకు మోటర్ బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి తక్షణమే మోటర్ సీజ్ చేస్తారు. క్యాన్ నెంబర్‌ను బ్లాక్ లిస్టులు పెడుతారు. ఆ తర్వాత లైన్ల వారిగా (క్యాన్‌నెంబర్ల జాబితా)తో మోటర్ ఫ్రీ టాప్‌వాటర్ లైన్లుగా జీఎంలకు ఆన్‌లైన్ నివేదిక సమరిస్తారు. మూడో దశలో మేనేజర్ల నివేదిక ఆధారంగా జిఎంలు క్షేత్ర స్థాయిలో లైన్లను ర్యాండమ్‌గా పరిశీలించి సంతృప్తి వ్యక్తమైతే సిజిఎంలకు నివేదిక సమర్పిస్తారు. అక్కడ నుంచి డైరెక్టర్, డైరెక్టర్‌నుంచి మేనేజింగ్ డైరెక్టర్ లాగిన్‌కు రోజువారిగా ఆన్‌లైన్ నివేదిక సమర్పిస్తారు. నాలుగో దశలో ఆ నివేదికలను బట్టి క్రాస్ చెక్ కోసం సిజిఎం, డైరెక్టర్, ఎండిలు క్షేత్ర స్థాయిలో ర్యాండమ్‌గా తనిఖీలు నిర్వహిస్తారు. జరిమానాలు విధించడం, మోటర్లు సీజ్ చేయడం కొనసాగిస్తారు.అలాగే ఈసర్వేలో సమగ్ర పరిశీలన జరపకుండ తప్పుడు నివేదిక సమర్పిస్తే మాత్రం ఆ స్థాయి అధికారి పనితీరు అంచనా వేసి ర్యాంకింగ్ విధించడంతోపాటు మెమోను జారీ చేయాలని జలమండలి నిర్ణయించింది.

### మోటర్ బిగించడం చట్టరీత్యా నేరం : ఎండి అశోక్ రెడ్డి

మహ నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి అన్నారు. అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి. కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు విధిస్తున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరి వల్ల మిగిలిన వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమానా విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తాం. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు పెడుతాం. వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో జలమండలి ఈడి మయాంక్ మిట్టల్, ఈఎన్సీ ఆపరేషన్ డైరెక్టర్ 2 విఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్ 1 అమరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ మహాసభలు




ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి

**చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** భారతీయ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ (బీపీటీఎంఎం) 7వ త్రై వార్షిక జాతీయ మహాసభలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు సంఘ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని బిఎంఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12 13 వ తేదీలలో నగర శివారులోని అన్నోజిగూడలో మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నేతలు నందకిషోర్ పెంటయ్య గౌడ్ ఎండి హబీబ్ శ్రీధర్ రెడ్డి సమ్మయ్య యాదవ్ శ్రీనివాస్ ముదిరాజ్, కిషన్ వజ్జా లింగం, సంతోష్ గౌడ్, మహేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా బియంయస్ అఖిల భారత అధ్యకులు శ్రీ హిరణ్యయే పాండ్యా, ఆల్ ఇండియా ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జ్ శ్రీ వాత్చాని బీపీటీయంయం అఖిల భారత పదాధికారులు, 25 రాష్ట్రాల ట్రాన్స్ పోర్ట్ యూనియన్ల ప్రతినిధులు పాల్గొనున్నారు. ఈ సమావేశాలలో దేశ వ్యాప్తంగా ప్రైవేట్ రవాణా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు చేసి పలు తీర్మానాలు ప్రవేశపెట్టటం జరుగుతుంది. వాహనాల ఇన్స్యూరెన్స్, వాహనాలు 15 సంవత్సరాలకు స్క్రాప్, జాతీయ రహదారుల లో డ్రైవర్లకు విశ్రాంతి గదులు, దేశ వ్యాప్తంగా డ్రైవర్ల కొరకు సంక్షేమ బోర్డు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు తదితర విషయాలపై చర్చ జరుగుతుంది. ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి రాబోవు కాలంలో చేపట్ట వలసిన ఉద్యమ కార్యాదరణ యోజన చేయబడుతుంది. కావున ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రైవేట్ ట్రాన్సీ పోర్ట్ డ్రైవర్లు, కార్మికులు మహా సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

### పేదవారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతోనే సన్న బియ్యం పంపిణీ : సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని స్వీకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

ప్రతి పేదవాడికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకం ప్రారంభించబడిందని మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం దేశంలోనే మొట్టమొదటిదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వ్యక్తమవుతోందని అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు బాల నగర్‌కు చెందిన రవి ముదిరాజ్ ఆహ్వానం మేరకు బుధవారం బండి రమేష్‌తో పాటు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రవి గృహంలో సన్న బియ్యం భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పేదవాడి సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్ప రెడ్డి, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధుసూదన్, లక్ష్మయ్య, శివ చౌదరి, రమణ, పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం పంపిణీ..



పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**నిజాంపేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

బాచుపల్లి మున్సిపాలిటీలో ఉన్న రేషన్ షాపులో రేవంత్ రెడ్డి అమలు చేసిన సన్నబియ్యం ప్రజలకి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 13వ డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్ లింగాల, రామచంద్రనాయక్, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మెడిటేషన్ మాస్టర్ కుంచపు రమా, అఖిల భారత ధోబి సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పి నవ్వలు పాల్గొని ప్రజలకు సన్న బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం కాంగ్రెస్ పార్టీ ఇలా సన్నబియ్యం పంచడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పేద, సామానన్య ప్రజలు కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.

### తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలి

**- బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర**



తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోల్లో వేయాలని మహిళలకు సూచనలు చేస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరూ తమ ఇళ్లల్లోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలలో వేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. బుధవారం కేకే-2 కాలనీలో శానిటేషన్ సిబ్బందితో కలిసి కమీషనర్ పర్యటించారు. అక్కడ మహిళలకు తడి,పొడి చెత్తను వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ఇళ్లల్లోని చెత్తను ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే వేయాలని, రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం గాయత్రీనగర్ కాలనీలో రోడ్లపై స్వీపింగ్ చేస్తున్న శానిటేషన్ సిబ్బందితో మాట్లాడారు. రోడ్లపై చెత్త ఉండకుండా శుభ్రం చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే అంటు రోగాలు రావన్నారు. మాధవీనగర్ కాలనీలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. వారంలో మూడు రోజులు కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో చెత్త సేకరణ, తడి,పొడి చెత్తపై మహిళలకు అవగాహన, స్వీపింగ్ వంటి అంశాలపై తనిఖీ చేయడం జరుగుతుందని కమీషనర్ శరత్‌చంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు రామానుజులు, రాము తదితరులు పాల్గొన్నారు.

### విశ్వావసు నామ సంవత్సర-విశిష్ట సేవా ప్రతిభా పురస్కారాల' ప్రదానం



విశ్వావసు నామ సంవత్సర-విశిష్ట సేవా ప్రతిభా పురస్కారాల'ను ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నివేదిత సమర్పణలో 'డాక్టర్ సినారె సినీ గీత వైభవం, విశ్వావసు నామ సంవత్సర-విశిష్ట సేవా ప్రతిభా పురస్కారాల' ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో పి.సుభాష్, శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి గాయని ఆమని ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త హాజరై ఈ పురస్కారాలను వంశీ సంస్థల అధినేత,కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, కళాపోషకులు వడ్లకొండ వెంకటరావులకు అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా డాక్టర్ తాటికొండ పట్టాభి, శృతిలయ సంస్థ చైర్మన్ డాక్టర్ బొక్కా భీమ్‌రెడ్డి, సంఘసేవకులు ఎం.శివకుమార్, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమని, పి.సుభాష్ స్వరసారథ్యంలో 'డాక్టర్ సినారె సినీ సంగీతోత్సవం' కార్యక్రమంలో భాగంగా గాయనీ గాయకులు రాజన్ ఫల్గుల, కాటూరి దుర్గాప్రసాద్, ముక్కంటి ఈశ్వరరావు, హనుమంతు, శరత్‌కుమార్, శిరీష, శ్రీదేవి(ముంబై), రోహిణి, రుద్రోజు తేజస్వినీ తదితరులతో కలిసి పాడిన పాటలు అందరిని అలరించాయి.

**ఆంజనేయస్వామి దేవాలయంలో నేత్రపర్వంగా 'సుదర్శనహోమం'**

**చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా బుధవారం 'సుదర్శన హోమం' కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు పద్మావతి, నిర్మల, ముక్క రామకృష్ణ, వెన్నెల కంటి వెనకాల శిశు కుమార్, మురికి గణేష్, నన్ను కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ రజతోత్సవంలో భాగంగా ఈనెల 27వ తేదీ వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం శివంరోడ్డులోని ఓ హోటల్‌లో నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ వరంగల్ బహిరంగ సభకు అంబర్‌పేట నియోజకవర్గం లోని ప్రతి బస్తీ, ప్రతి గల్లీ, ప్రతి కాలనీ నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకుని నియోజవర్గంలోని అన్ని ప్రాంతాలలో పార్టీ జెండాలను ఎగురవేసి, దండిగా కదలిరావాలని అన్నారు. ప్రతి ఒక్కరూ గులాబీ రంగు దుస్తులు ధరించాలని, నియోజకవర్గం మొత్తం గులాబి రంగుతో పండుగ వాతావరణం కనిపించాలని సూచించారు. ఆ రోజు ఉదయం 8.30 నిమిషాలకు ఫీవర్ హాస్పటల్ చౌరస్తాలో జెండా ఎగురవేసి, అనంతరం బస్తీలలో జెండా ఎగురవేయాలని, అందరికీ భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను ఎండగట్టడానికి ఈ సమావేశం వేదిక అవుతుందని, హెచ్‌సియూ ఘటనతో కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వి.రవీంద్రరావు, భూపతినాథ్, కిషన్‌రావు, విజయేంద్రసాగర్, భాస్కర్‌గౌడ్, గోనె ప్రదీప్‌రావు, కూర నరేందర్, పులిజాల గెలవయ్య, ఓం ప్రకాష్‌యాదవ్, ఎర్రబోలు నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్రమోహన్, భీష్మదేవ్, సాయినిమూర్తి, రమణనాయుడు, శోభ ముదిరాజ్, ఇర్ఫాన్‌సుల్తానా, లావణ్య, వన్నడి రమ్య, స్వప్న పాల్గొన్నారు.

### జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర



**నిజాంపేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త**

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 6వ రోజు పాదయాత్ర నిర్వహించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ, 19వ డివిజన్‌లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి సెక్రటరీ కొలన్ బాల్ రెడ్డి, కమ్మెట నారాయణ, 19వ డివిజన్ అధ్యక్షులు డీలర్ శంకర్, 18వ డివిజన్ అధ్యక్షులు కె రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, కే అశోక్, శెట్టి జీతయ్య, కోలన్ ప్రశాంత్ రెడ్డి, యువ నాయకులు జిత్తు, టిల్లు, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, వాసు వరగాని, సందీప్, రాము, టీ జెంతేందర్, కే జితేందర్, కే ప్రశాంత్, కే మల్లేష్, తరుణ్, తిరుపతి రెడ్డి, జగన్ యాదవ్, రాజి రెడ్డి, రాజేందర్, జిత్తు, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, హరియా నాయక్, రాంచందర్ నాయక్, సురేష్ రెడ్డి, సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వీర బాబు, సాయి, ప్రేమ్, కోటేశ్వరి, సాయి రాజ్, నవ్య, మౌళీశ్వర్, పితాని శ్రీనివాస్, మురళి, ప్రశాంత్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, కరుణ, నాగిన, రమణి, సరిత రెడ్డి, ధనలక్ష్మి, రమ, మొహమ్మద్, రఘు, హరి బాబు, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, గోలి శ్రీను, రమేష్, దినేష్, క్రాంతి, మల్లికార్జున్, లోకనాధం, ఏ.శ్రీనివాస్, విజయ లక్ష్మి, తులసి దాస్, మధు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### "చైత్ర చంద్రిక" శీర్షికన అభినయం పై ప్రత్యేక శిక్షణా శిబిరం



"చైత్ర చంద్రిక" శీర్షికన అభినయం పై ఒక ప్రత్యేక శిక్షణా శిబిరంకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వసుంధర,తదితరులు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి నిర్వహణ లో "చైత్ర చంద్రిక" శీర్షికన అభినయం పై ఒక ప్రత్యేక శిక్షణా శిబిరం ఏప్రిల్ 18 నుండి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు ప్రఖ్యాత నర్తకీమణి, "పద్మభూషణ్" విదుషి స్వప్నసుందరి (ఢిల్లీ) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి తెలియజేసారు. బుధవారం ఈ కార్యక్రమానికి చెందిన పోస్టర్ ను చిక్కడపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఖజానా మరియ లెక్కల శాఖ ఉపసంచాలకులు జి. వసుంధర, సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సుల్తాన్ బజార్ శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో జరిగే ఈ కార్యశాల లో స్వప్నసుందరి ఆరుదైన నృత్యసాహిత్యాంశాన్ని ఎంపిక చేసుకొని, అభినయ విధానాన్ని నేర్పుతారు. ఆ సాహిత్యాంశంలో వున్న నాయికావస్థను ప్రేక్షకులు రసానుభూతి పొందే విధంగా అభినయించె పద్ధతి నేర్పుతారని సుధామాల వివరించారు. ఏప్రిల్ 23 వ తేది నాడు తెలంగాణ సారస్వత పరిషత్ హాలు లో విదుషి స్వప్నసుందరి చే "లాస్య లతిక" శీర్షికన అభినయ ప్రధాన నృత్య ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్టు మధుమతి కులకర్ణి వివరించారు. దక్షిణభారతంలోనూ, దేశంలో ఇతర ప్రాంతాలలో స్థిరపడిన తెలుగు కవుల నృత్యసాహిత్యాంశాలకు ఆమె అభినయ ప్రదర్శన చేస్తారు.నృత్య గురువులు డాక్టర్ ఇందిరా హేమ, సంజయ్ కుమార్ జోషి, కళారత్న పురస్కార గ్రహీత మాధవీమాల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఓయూలో ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

**తార్నాక, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు రక్తదానం చేసేవారు ప్రాణదాతలతో సమానమని రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెలగద్దర్, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో అధ్యక్షుడు మేడ శ్రీను ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎన్ఎస్‌యుఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం గత 55 ఏండ్లుగా ఎన్ఎస్‌యుఐ అలుపెరగని పోరాటం నడుపుతుందన్నారు.యువత మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రితేష్ రావు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు మోతే శోభన్ రెడ్డి,నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉషా కిరణ్, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి నిర్మలా రెడ్డి, శ్రీరాముల శివ, రచనా రెడ్డి,సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్ల రమేష్, ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్ రావు, వికాస్ యాదవ్, సాయి ఓంకార్ గౌడ్ ,రాణి రాథోడ్ ,మోహన్, శంకర్,సురేష్,అభిలాష్, వీరు,అనిల్,కృష్ణ, రవి, రామచందర్, విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు విద్యార్థులు పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### మత్తు పదార్థాలను నివారణకు యువత కీలక పాత్ర పోషించాలి : సందీప్ శాండిల్యా



'మత్తు పదార్థాల నివారణ'పై జరిగిన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు, పోలీస్ ఉన్నతాధికారులు, కళాశాల ప్రముఖులు

**సైఫాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మత్తు పదార్థాలను నివారించడంలో యువత కీలక పాత్రను పోషించాలని తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ షండిల్యా సూచించారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల ఆనేక అనర్థాలు వస్తాయని, జీవితాలే నాశనం అవుతాయని, ఈ విషయాన్ని ముఖ్యంగా యువత ముందుగా తెలుసుకోవాలని కోరారు. వాసవి ఇంజనీరింగ్ కళాశాల, తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్స్ బ్యూరో (టిజిఎ ఎన్‌బి) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రాంగణంలో 'మత్తు పదార్థాల నివారణ'పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎస్పీ రూపేష్ చెన్నూరి ప్రసంగిస్తూ మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహన పెంపుదల అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాల బారిన పడుతున్న యువతను రక్షించేందుకు సమాజం చొరవ చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పి.సీతారాం, డిఎస్పీ సుబ్బిరామిరెడ్డి, అదనపు డిఎస్పీ కృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఉస్మానియా విశ్వవిద్యాలయం రాష్ట్ర అవగాహన కార్యక్రమాల నోడల్ అధికారి జి.అన్నపూర్ణ, ఎన్ఎస్ఎస్ ప్రో గ్రాం కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ. విద్యాసాగర్, వాసవి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.వి.రమణ, వాసవి అకాడమీ ఆఫ్‌ఎడ్యుకేషన్ అధ్యక్షుడు పి.రామ్మోహన్‌రావు, సిఇఒ పి.బాలాజీ, కోశాధికారి పార్థసారధి, కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎం.ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. అంతకు ముందు మత్తు పదార్థాల అవగాహనపై జరిగిన పోటీలలో రాష్ట్రంలోని వివిధ సాంకేతిక విద్యా సంస్థల నుంచి వచ్చిన 202 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులుగా నగదు బహుమతులు, ప్రశంస పత్రాలు, ట్రోఫీలను ముఖ్య అతిధులు అందజేశారు.

## వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం : ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్



వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

**నార్సింగి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో నీటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని పిఅండ్‌టీ కాలనీలో జల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను కమీషనర్ బి.శరత్‌చంద్రతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పెరిగిన ఎండ తీవ్రత వలన ఇళ్లల్లో వేసుకున్న బోర్లు ఎండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు నాకు సమాచారం ఉందన్నారు. మణికొండ, నార్సింగి, బండ్లగూడ కార్పొరేషన్ పరిధుల్లోని నాయకులు, కాలనీ ప్రతినిధులు నీటి సమస్య పరిష్కరించాలని కోరారని తెలిపారు. ప్రజల సమస్యను జల మండలి ఉన్నతాధికారులను కలిసి నీటి సరఫరాను పెంచాలని కోరడం జరిగిందని వివరించారు. వారానికి మూడు రోజులు నీటిని వదులాలని జల మండలి అధికారులకు సూచించామన్నారు. అలాగే వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల సంఖ్యను కూడా పెంచుతున్నామన్నారు. క్యాన్ నెంబర్ ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ వాటర్ ట్యాంకర్‌లను బుక్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బి.మహేందర్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, శ్రీనాథ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.కృష్ణారెడ్డి, సురేష్‌గౌడ్, రాంప్రసాద్, ఖాజా, సంగారెడ్డి, సుమన్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ కేంద్ర మంత్రి టైగర్ అలె నరేంద్ర వర్ధంతి సభ



మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ టైగర్ అలె నరేంద్ర చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్త, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ టైగర్ అలె నరేంద్ర వర్ధంతి కార్యక్రమం బుధవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథుగా కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్,బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ హాజరై అలె నరేంద్ర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన పోరాటంలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నరేంద్ర ,ఆర్ఎస్ఎస్ క్రియాశీలక కార్యకర్తగా, మాజీ కేంద్ర మంత్రి గా ప్రజలకు విశిష్ట సేవలను అందించారని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్,సీనియర్ నాయకులు శ్రీకాంత్,దామోదర్,ఉమేష్,సత్తి రెడ్డి,ప్రకాష్ యాదవ్, అశోక్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,సురేష్,లక్ష్మణ్ యాదవ్,దోనేటి సత్యం,డి.కుమార్, రహమత్ అలి,నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేస్తున్న చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్

**చార్మినార్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నరేష్ అన్నారు.నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన పన్నెండు మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నదని,ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.సిఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేసినందుకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్ట్ ఎమ్మెల్యే అందేలా శ్రీ రాములు యాదవ్,బిజెపి నాయకులు

**మైలార్‌దేవ్‌పల్లి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కంటెస్ట్ ఎమ్మెల్యే అందేలా శ్రీ రాములు యాదవ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలు,పలు బిల్లులు గురించి తెలిపారు. నాయకులు,కార్యకర్తలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జోగిరవి బుచ్చి రెడ్డి,ఎన్.జగన్, సంతోష్ గౌడ్,సిహెచ్ వెంకట రమణ,గుప్తా నర్సిరెడ్డి,వల్లూరి శ్రీనివాస్,వినయ్ రెడ్డి,శ్రీ కాంత్ రెడ్డి,రాజ్‌కుమార్, రామకృష్ణ ,శ్రవణ్ కుమార్,మన్మోహన్ రెడ్డి,మధుసూధన్‌రెడ్డి,ఉడుత లక్ష్మీ, శంకర్‌రెడ్డి,బండి నరోత్తమ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

### పాతబస్తీ హుస్సేనీఆలంలో ఇద్దరు అదృశ్యం

**చార్మినార్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

పాతబస్తీలో ఇద్దరు అదృశ్యమైన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం.....మహారాష్ట్రకు చెందిన ఉమాకాంత్ పాండే భార్య అనసూయ (28) ఇద్దరు పిల్లలతో కలిసి పెట్లాబూర్జు ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఉమాకాంత్ మూసాబౌలిలోని ఓ వస్త్రాల దుకాణంలో పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కాగా ఉమాకాంత్ భార్య అనసూయ మార్చి నెల 29వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంత వరకు రాలేదు.ఆమె కోసం కుటుంబ సభ్యులు అన్ని చోట్ల గాలించిన ఫలితం లేకపోయింది.దీంతో భార్య అనసూయ కనిపించటం లేదంటూ భర్త ఉమాకాంత్ పాండు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**వస్త్రాలు ఖరీదు చేయటానికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం**

వస్త్రాలు ఖరీదు చేయటానికి షాపుక వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం....ఉస్మాన్‌బాగ్‌కు మహ్మద్ షరీఫ్ (30) మార్చి నెల 19వ తేదీన హాసన్‌నగర్‌కు చెందిన బావమరిదితో కలిసి పాతబస్తీలోని వస్త్రాల దుకాణంలో బట్టలు ఖరీదు చేయటానికి వెళ్లాడు.బట్టలు ఖరీదు చేసిన అనంతరం తన బావమరిదిని ఇంటికి పంపించిన షరీఫ్ ఇంత వరకు ఇంటికి చేరుకోలేదు.ఇంత వరకు అతనిజాడ తెలియకపోవటంతో కుటుంబ సభ్యులు మహ్మద్ షరీఫ్ కనిపించటం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు

**- బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు**

**నార్సింగి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజు పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అలవికానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలను మోసం చేసిందని, 420.రోజులవుతున్నా 420.హామీలు, ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గ్రామాల్లోని ప్రజలు, రైతులు, నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, వృద్దులు అంతా కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఎప్పుడు సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా దక్కవన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో కుటుంబానికి 20.కేజీలున్న పరిమితిని ఎత్తేసి, ప్రతీ కుటుంబ సభ్యుడికి ఆరు కేజీల బియ్యం ఇవ్వడం ప్రారంభించారన్నారు. కేసీఆర్ హయాంలో 6,47,479.కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో స్వయంగా నేటి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారన్నారు. సన్నబియ్యంను ఇస్తున్నామని పెద్దగా ప్రచారం చేసుకుంటున్న నాయకులు అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ఆటిజం లక్షణాలు ఉన్న పిల్లలకు ఉచిత స్క్రీనింగ్

**- మాధవి ఆదిమూలం**



ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమలో మాధవి ఆదిమూలం, డా.శివ అనూప్ ఎల్లా తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:**

ఆటిజం లక్షణాలు ఉన్న చిన్నారుల కోసం ఉచిత స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు ఆటిజం సొసైటీ ఆఫ్ ఏపీ మరియు తెలంగాణ వ్యవస్థాపకురాలు, అనన్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ మాధవి ఆదిమూలం తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సైకియాట్రిస్ట్ డా. శివ అనూప్ ఎల్లా తో కలిసి ఆమె మాట్లాడారు. ఆటిజంను తొందరగా గుర్తించి చికిత్స చేపట్టినట్లయితే, పిల్లలు ఆరోగ్యంగా ఎదగగలుగుతారని వివరించారు. "పుట్టిన ప్పటి నుంచి రెండేళ్ల లోపు ఆటిజం లక్షణాలను గుర్తించి తగిన చికిత్స అందిస్తే, స్పీచ్, ఆక్యుపేషనల్ థెరపీ ద్వారా అభివృద్ధిని సాధించవచ్చు. ఆలస్యం జరిగితే పిల్లల ఎదుగుదలపై దీర్ఘకాలిక ప్రభావం పడే అవకాశం ఉంటుంది" అని మాధవి పేర్కొన్నారు. ప్రపంచ ఆటిజం అవగాహన నెలలో భాగంగా, ఈ నెలలో ఉచిత స్క్రీనింగ్‌తో పాటు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ సేవలు కూడా అందిస్తున్నట్టు తెలిపారు.

### 12న అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి నిశాన్ యాత్ర



శ్రీ హనుమాన్ జయంతి నిశాన్ యాత్ర బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

**చార్మినార్,ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీలో ఈ నెల 12వ తేదీన హిందూ ధర్మ ప్రేమీ సంస్థ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ హనుమాన్ జయంతి నిశాన్ యాత్రను నిర్వహించనున్నామని మండలి అధ్యక్షులు మెఘారాణి అగర్వాల్ తెలిపారు.శనివారం ఉదయం యాత్ర శ్రీ గోపాల్ మందిరం నుంచి ప్రారంభమై ఉర్దూగల్లీ, మామాజు మ్లాపాటక్,బడ్‌కాజాడ్, ఘాన్సీ బజార్,మిట్టికాషేర్ మీదుగా మదన్ భవన్ వరకు కొనసాగుతుందని ఆమె తెలియజేశారు.కాగా హనుమాన్ జయంతి నిశాన్ యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను సంస్థ ప్రతినిధులు విడుద చేశారు.ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రేమీ సంస్థ ప్రతినిధులు ఉమేష్ సింగానియా, ,పవన్ మిశ్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

### రాబోయే తరాలకు విష రహిత ఆహారాన్ని అందించాల్సిన అవసరం ఉంది



**గన్‌ఫౌండ్రి,ఏప్రిల్ 9ప్రభాతవార్త:** రాబోయే సంవత్సరాల ఆహారమే ఆరోగ్యం అనే ఒక ప్రణాళిక ద్వారా విష రహిత ఆహారాన్ని సమాజానికి అందించాల్సిన భాధ్యత ఉందని వ్యవసాయ శాఖ వైద్యులు ఎ.వి.రావు,రవీంద్రబాబులు అన్నారు.ఈమేరకు నాంపల్లి ఎగ్జిబి షన్ మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎగ్జిబిషన్ సొసైటి ప్రతినిధులు,రంగారావు,సూర్యకళ,జి.వి రంగారెడ్డి, ఎన్. సంజీవ్‌కుమార్,అధిత్య మార్గం కలసి మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14 తేదీ వరకు అగ్రిహార్టికల్చరల్ సొసైటి, ఎకానమిక్ కమి టి,ఎగ్జిబిషన్ సొసైటి సంయుక్త ఆధ్వ ర్యంలో రైతులు, ప్రజలు,వ్యవసాయ సంబంధిత పర్యావరణ పరిరక్షణ, భూసార పరిరక్షణ,ఆధునిక వ్యవసాయ పద్ధతులు,సేంద్రియా విభాగాలపై నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో రైతు మహోత్సవ, సేంద్రీయ మేళాను నిర్వహించనున్నట్లు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర రైతులకు మరిన్ని సేవలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయంలో సాంకేతిక అధిక దిగుబడి వంగడాలు,సేంద్రీయ పంటలు నీటి పారుదల బిందు సేద్యం,పౌల్ట్రి,పాడి,మత్స్య,చేనేత వ్యవసాయానికి ఉపయోగపడే డ్రోన్లు పరికరాల రంగాలల్లో పూర్తి సమాచారాన్ని ఈ మహోత్సవంలో ఏర్పాటు చేసే స్టాళ్ల ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి : అబ్రార్



అజంపురలో పర్యటిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్ పేట ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకులు అబ్రార్ పేర్కొన్నారు. అజంపుర డివిజన్ లోని పలు ప్రాంతాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. డివిజన్ లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ పిర్ సింగ్, ఎఇ మల్లికార్జున్, వర్క్ ఇన్ స్పెక్టర్ హమ్మద్, జలమండలి టెక్నికల్ ఆఫీసర్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాగర్ పార్కులో జిమ్ పరికాకరాలు ఏర్పాటు చేస్తా :లచ్చిరెడ్డి



పార్కులో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీలో పార్కులో ఓపెన్ జిమ్ పరికరాలను మరియు గ్రీనరీ, సిట్టింగ్ బెంచీల ఏర్పాటు కొరకు కృషి చేయాలని కాలనీవాసులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారిని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ గారు అట్టి పార్కును ఈ రోజు సంబంధిత జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ రాజ్ కుమార్ గారు మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ మేనేజర్ మేధా గార్లతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ అతి త్వరలోనే పార్కు అభివృద్ధిపరిచే విధంగా చర్యలు చేపడతామని కాలనీవాసులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఓ వి ఆర్ కుమార్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ మరియు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



నిర్మాణంలో ఉన్న సి.సి.రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగుల

**వనస్థలిపురం. ఏప్రిల్.9.ప్రభాతవార్త :** అభివృద్ధి పనులలో నాణ్యత పాటించి,త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్ ,పవన్ వీడియో వీధిలో నిర్మిస్తున్న సి.సి.రోడ్డు పనులను బుధవారం అధికారుల తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులకు ఇబ్బందులు కలుగకుండా ,నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు విగ్నేశ్వరి,రమేష్,కాలనీవాసులు సంఘమేశ్వర్,సాయి కిరణ్ గౌడ్, సంతోష్,రాంరెడ్డి,రత్నాకర్, వినయ్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌కు నగదు పురస్కారంతో సత్కారం



ప్రయాణికుడికి లాప్‌ట్యాప్‌లను అందజేస్తున్న చాదర్ ఘాట్ పోలీసులు

**మలక్ పేట ,ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** సమాజానికి ఆదర్శంగా నిలిచే పౌరుల నిజాయితీ చర్యలను హైదరాబాద్ నగర పోలీస్ శాఖ ఎప్పుడు అభినందిస్తుందని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ ఎం. రాజు పేర్కొన్నారు. తన ఆటోలో ప్రయాణికుడు మర్చిపోయిన రెండు ల్యాప్టాప్ లను వెంటనే పోలీసులకు అప్పగించి తన నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్ ను పోలీసులు సత్కరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చైతన్య పురి కి చెందిన సాఫ్ట్ వెర్ ఉద్యోగి జి. శ్రీనివాసరావు విధులు ముగించుకుని ఈనెల 3వ తేదీన సీతారాం బాగ్ లో ఆటో ఎక్కాడు. గమ్యస్థానంలో దిగే సమయంలో కార్యాలయానికి చెందిన రెండు ల్యాప్టాప్ లను ఆటో లోనే మర్చిపోయి దిగడం జరిగింది. ఆటో దిగిన తర్వాత గమనించిన అతను చాదర్ ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ప్రయాణికుడు తన ఆటో లో ల్యాప్టాప్ లను మర్చిపోయినట్లు గుర్తించిన ఆటో డ్రైవర్ ఉప్పల్ కి చెందిన రామచందర్ వాటిని మహంకాళి పోలీస్ స్టేషన్ల లో అప్పగించాడు. చాదర్ ఘాట్ ,మహంకాళి పోలీసుల సామన్వయంతో బుధవారం ల్యాప్టాప్ లను ప్రయాణికుడు శ్రీనివాస రావుకు అప్పగించారు. నిజాయితీతో వ్యవహరించిన ఆటోడ్రైవర్ రామచందర్ కు పోలీసులు వేయి రూపాయల నగదు పురస్కారం అందజేసి సత్కరించి అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో లక్షవత్తుల దీపోత్సవం



లక్షవత్తుల దీపోత్స వాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీ

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ వాన వికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో శ్రీమహాలక్ష్మి యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా లక్షవత్తుల దీపోత్సవం కార్యక్రమం వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో నిర్వహించారు. శ్రీత్రిదండి శ్రీదేవనాథ రామానుజ జీయర్‌స్వామి ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఉత్సవాలలో భాగంగా మంగళ సౌభాగ్యాలకు కోసం శ్రీలక్ష్మీనారాయణ మహిళలతో శోభాయాత్ర నిర్వహించారు. పసుపు కుంకుమలతో లక్షకుంకు మార్చిన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రహదోష నివారణకు కుజదోష నివారణకు సకల కార్యదర్శి సుదర్శన ఇష్టి యజ్ఞం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చైర్మన్ సోమ సురేష్‌కుమార్‌గుప్తా, ప్రధానకార్యదర్శి జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, నాగమల్ల శ్రావణ్ కుమార్, దాచేపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భుకబ్జాకు యత్నిస్తున్న వారిని అడ్డుకున్న కమ్మగూడ ప్లాట్ల యజమానులు





**తుర్కయంజాల్ ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని కమ్మగూడా సర్వేనెంబర్ 241, 242, 243, 245 లో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు తమదంటూ బెదిరిస్తున్నారని బుధవారం ప్లాట్ల వద్ద ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది,మేము గత 20 సంవత్సరాల క్రితం కొన్న ప్లాట్లు,ఇల్లు నిర్మించుకుని ఉంటున్న ప్రాంతాన్ని, మాదంటూ భూ కబ్జాదారులు వచ్చి గత కొద్ది రోజులుగా బయ భ్రాంతులకి గురి చేస్తున్నారని, కమ్మగూడ ప్లాట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారులు, మెహదీపట్నం నుండి మహిళలను బస్సులలో తెచ్చి బెదిరించడానికి పాల్పడుతుండగా అడ్డుకున్న ప్లాట్ల యజమానులు వారిని తరిమి వేయటం జరిగింది,అక్కడ కబ్జాదారులకి చెందిన బైక్ లు తలగలబెట్టి మహిళలు వచ్చిన బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. ప్లాట్ల యజమానులు,ఓపెన్ ప్లాట్లు,టెంపరరీ వాల్స్ ను,జెసిబి లతో కులుస్తుండగా అడ్డుకోవడంతో ఇరువర్గాలకు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది,ప్లాట్లు కాకముందు నుండే ఈ ల్యాండ్ పై కేసు ఉందని ఫైనల్ డిక్రీ ఉండడం తో మేము పొసిషన్ కి వెళ్తున్నామని అంటున్నారు అక్కడకి వచ్చిన భూ కబ్జాదారులు మేము కూడా కోర్టులో కేసు వేయటం తో ఇంజక్షన్ ఆర్డర్ ఉందని తెలుపుతున్నారు. ప్లాట్స్ యజమానికి, ఇరువర్గాలు కోర్టులో కేసులు నడుస్తుండగానే ఘర్షణ చోటు చేసుకోవడం తో వనస్థలిపురం పోలీసులు పెద్ద సంఖ్యలో వచ్చి అదుపులోకి తీసుకున్నారు.

# మహిళలకు షీ టీమ్స్ కొండంత అండ : రాచకొండ సిపి సుధీర్ బాబు



**నేరెడ్ మెట్,కమిషనరేట్,ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ..వారిని,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు బుధవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 203 (మేజర్స్138 ,మైనర్స్65) మందిని షీ టీమ్స్ పటుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సీపీ క్యాంపు ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో, కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గత నెల తేదీ 1 నుండి 31 తేదీ వరకు 249 పిర్యాదులు అందినాయని, అందిన ఫిర్యాదులలో ఫోన్ల ద్వారా వేదించినవి 30, సోషల్ మీడియా అప్ ద్వారా వేదించినవి87 , నేరుగా వేదించినవి - 132. వాటిలో క్రిమినల్ కేసులు14, పెట్టి కేసులు 84, మరియు 116 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి శ్రీమతి టి. ఉషా రాణి, ఇన్స్పెక్టర్ ముని, అంజయ్య, అడ్మిన్ ఎస్ఐ రాజు మరియు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి అసమర్థతతోనే మంచినీటి సమస్య : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థత కారణంగానే హైదరాబాదులో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని,వేసవిలో ప్రజలు దాహార్తిగా ఉన్నా, ప్రభుత్వానికి చలనం లేకుండా పోయిందని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో మంచినీటి సమస్య తలెత్తిందని తెలిసి జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గడచిన 10 సంవత్సరాలుగా కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నీరు నిరంతరంగా అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత 3 నెలలుగా నీటి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నగరంలో మంచినీటి సమస్య తలెత్తుతుందని, ట్యాంకర్లు దర్శనమిస్తున్నాయన్నారు. ఈ మండువేసవిలో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రజలు నిలదీసిన అధికారులు స్పందించలేని పరిస్థితి అన్నారు. మార్పు తీసుకొస్తామన్న ప్రభుత్వం కనీసంగా తాగునీటి సమస్య పరిష్కరించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అధికార యంత్రాంగం తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి భూములు అమ్మటంపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, శ్యామ్‌గుప్తా, జగన్, జాహీద్, సాజిద్, శ్రీమన్నారాయణ, పెంబర్తి శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, కంచర్ల శేఖర్, రహీం, శ్రీకాంత్‌గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రామచంద్రస్వామి కళ్యాణోత్సవాలు



ఉప్పల్ రామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో అపర భద్రాదిగా ప్రసిద్దిగాంచిన ఉప్పల్‌లో సుప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు మోత్కూరి రాఘవదాసు, మోత్కూరి కృష్ణశర్మ, ఎం.వి.శర్మ, ఎం.అక్షయ్‌శర్మ తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఉప్పల్‌లో సుప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలో భాగంగా ఈనెల 6వ తేది నుంచి 12 వరకు ఉత్సవాలు జరుగుతాయని, ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని సూచించారు. ఇదిలా ఉండగా మంగళవారం దశవర్ణ పూజ, శేష వాహన సేవ, గరుడ వాహన సేవ నిర్వహించారు. బుధవారం ఎం.లక్ష్మీనారాయణదాసు స్మారకార్థం అన్నదానం నిర్వహించారు. 10న విమాన రదోత్సవం, 11న చక్రతీర్థం, వసంతోత్సవం, శృంగార డోలోత్సవం, 12న హనుమంత్ విజయోత్సవం ఉంటుందని ఆలయన పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు అన్న బాలకృష్ణ, పిల్లి నాగరాజు, జెట్ట కిషోర్, బి.నిరంజన్‌చారి, శ్రీనివాసాచారి, కృష్ణగౌడ్, జగన్, గడ్డం పాపిరెడ్డి, ఓంకార్‌సింగ్, కంచెమీది శివయ్య, నవీన్‌గౌడ్, రంగ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**తుర్కయంజాల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించా లని డిమాండ్ చేస్తూ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబే ద్కర్ చౌరస్తా వద్ద నాగార్జునసాగర్ రహదారిపై వంట గ్యాస్ సిలిండర్ తో సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి.కిషన్ మాట్లాడు తూ... అంతర్జాతీయ మార్కెట్ లో క్రూడాయిల్ ధరలు 2024 నుంచి క్రమంగా తగ్గుతూ ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయనీ కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడ నున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తువుల ధరలపై కూడా పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, బడుగు మాల్యాద్రి, నాయకులు ఎన్ యాదగిరి, గనిపల్లి రాములు, మద్దెల యాద య్య, జక్క హనుమంత్ రెడ్డి, గుండా బాలరాజ్, బండ బీరప్ప, మధుకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, హరీష్ తదితరులు పాల్గొన్నారు



కమిషనర్ సరస్వతికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఎయిర్‌పోర్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అరుణ్

## స్పష్టమైన విధానంతో అర్హులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేయాలి: సబితా ఇంద్రారెడ్డి



తన క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** స్పష్టమైన ప్రణాళికతో సరైన విధానంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన వారికి మంజూరు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనం తరం ఆమె మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ పాలనలో ఒక నిర్దిష్టమైన విధానం ప్రకారం వ్యాధిగ్రస్త, ప్రమాద, అనారో గ్య బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందే దని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో చెక్కుల జారీలో పారదర్శకత విషయంలో అస ్పష్టత ఉందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం ఎప్పుడు అందుతుందో.. ఎంత వస్తుందో.. ఎప్పుడు చెక్కు లు ఇస్తారో అర్థం కాకుండా ఉందనాన్నరు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి సమర్థవంతంగా స్పష్టమైన విధానంతో చెక్కులను జారీ చేయాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లకు చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాచారంలో మరొక నూతన సంఘం ఆవిర్భావం





సంఘం నూతన కమిటీ ప్రతినిదులు

**నాచారం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** నాచారం బీసీ సంఘాల జేఏసీ. నాచారం లోని బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయం లో నాచారం లోని పలువురితో బీసీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. దళిత సంఘాల జేఏసీ మాదిరిగానే బీసీ సంఘాల జేఏసీనీ కూడా ఏర్పాటు చేయాలని అందరూ అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్ల రాధకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీసీ ప్రతినిధులు.. దొంతుల శ్రీనివాస్ కుమ్మరి, ఐతగోని రమేష్ గౌడ్, రాజబాబు పటేల్, కనుకుంట్ల విజయ కుమార్, వంజ మధు ముదిరాజ్, రమేష్ నాయి, వెంకటేష్ నేత, స్వామి, నాయి తదితరులు పాల్గొన్నారు.. ఏప్రిల్ 11 వ తేదీన మహాత్మా జ్యోతిబా పూలే జయంతినీ ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు తీర్మానించడం జరిగింది.. త్వరలో బీసీ సంఘాల జేఏసీ కమిటీ నీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, అంజి మాదిగ,టీచర్ అమరేందర్ రావు,కొమ్మగాళ్ళ వెంకటేశ్వర్లు,బొడ్డు శివ,ఏళ్ల సంతోష్,జితేందర్.

## ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### - పాల్గొన్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి



జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

**తార్నాక, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** నగరంలోని వివిద ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఓ.యూలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్‌యూఐ జెండాను వారు ఎగరవేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఐక్యత, ఎన్ఎస్‌యూఐ సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉస్మానియా యూనివర్సిటీ కీలక పాత్ర పోషించిందని, అనేక విద్యార్థుల త్యాగాల, బలిదానాలు ఫలితంగానే తెలంగాణ సాధ్యమైందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవల్లో చురుకుగా పాల్గొనాలని, సమాజానికి అవసరమైన మార్పును తెచ్చే యువతగా ఎదగాలని పిలుపునిచ్చారు.అనంతరం టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ కేవలం విద్యార్థి సంఘమే కాకుండా, యువత భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంకేశ్వర్ బజార్‌లో నాలా పూడికతీత పనులు



నాలా పూడికతీత పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ శంకేశ్వర్ బజార్‌లోని మజీదు వద్ద నాలా పూడికతీత పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా నాలాలో పూడిక తీయకపోవడం వల్ల వర్షాలు పడినప్పుడు లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరదనీరు వస్తుందని స్థానికులు తన దృష్టికి తీసుకువరావడంతో వెంటనే నాలా పూడికతీత చేపడుతున్నామని అన్నారు. నాలా పూడికతీత పనులకు చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు అడ్డుగా ఉండడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి పనులకు ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, స్థానికులు చంద్రయ్య, నాగరాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు మార్చి నెల జీతాలు విడుదల చేయాలి

### -సాంఘీక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ , ఉద్యోగుల సంఘం

**సైదాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అయిదు గురుకుల సొసైటీలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, జనరల్ గురుకులాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు మార్చి నెల జీతాలు వెంటనే విడుదల చేయాలని సాంఘీక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ మరియు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఎన్.దయాకర్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో పనిచేసే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు రాకపోవడంతో ఈఎంఐల చెల్లింపులతో పాటు అనేక రకాల ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. బ్యాంకు లోన్లు తీసుకున్న వారి సిబిల్ స్కోరు పడిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘీక సంక్షేమ గురుకులాల్లో కొంత మంది పార్ట్‌టైం ఉద్యోగులకు ఫిబ్రవరి నెల జీతాలు కూడా రాలేదని వారు పేర్కొన్నారు. సాంఘీక సంక్షేమ గురుకులాల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రెండు డి.ఎ ఏరియర్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. గురుకులాల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా తప్పనిసరిగా చేయాలని ప్రముఖ యోగ గురువు ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 19వ తేదీ వరకు వనస్థలిపురంలో శ్రీషిరిడిసాయి యోగ శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుంది తెలిపారు. ఉదయం సాయంత్రం రెండు సమయాలలో శాంతినగర్ కాలనీలో శ్రీకనకదుర్గాదేవి దేవాలయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



గ్రూప్ -1లో 30వ ర్యాంకర్ శంతను కుమార్ రెడ్డిని అభినందిస్తున్న కమిషనర్ రాచకొండ సిపి సుధీర్ బాబు

## ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేయాలని ఎంపి ఈటలకు వినతి



ఎలివేటెడ్ కారిడార్ పూర్తి చేయాలని ఎంపి ఈటల రాజేందర్‌కు వినతి పత్రం ఇస్తున్న బిజెపి నేతలు

**ఉప్పల్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యంపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నేని పణీందర్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నేతలు ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ ప్రధాన రహదారిలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు వివరించారు. కారిడార్ పనులు 9 సంవత్సరాలుగా జరుగుతున్నాయని, దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది మృత్యువాత పడ్డారని విన్నవించారు. దీనిపై సంబంధిత అధికారులతో ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడారు. రోడ్డు పనులు వేగవంతం చేయాలని, లేకుంటే తాను స్వయంగా దీక్ష చేస్తానని హెచ్చరించారు. రోడ్డు వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు శామీర్‌పేట ధర్మారెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి, యు.బల్వంతాచారి, తీగ విఠల్‌రావు, శ్రీధర్‌గుప్త, హనుమంతరెడ్డి, ఆదిలక్ష్మి, ఈగ లక్ష్మణ్, శ్రవన్‌కుమార్‌గౌడ్, దువ్వాల రమేష్, ఎల్లగోని శ్రీనివాస్‌గౌడ్, ఎం.పద్మ, నామ అనిత, శారధ, మైత్రి, స్వామిగౌడ్, సతీష్‌గౌడ్, భాగ్యరాజ్, రాహుల్, వెంకట్, వినయ్, అభినయ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను విస్మరిస్తున్న బిజెపి : కటకం నర్సింగ్‌రావు



రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న కటకం నర్సింగ్‌రావు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి నాయకత్వం బీసీలను పూర్తిగా విస్మరిస్తోందని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకుడు కటకం నర్సింగ్‌రావు ఆరోపించారు. పార్టీలో బీసీలకు ప్రాధాన్యత తగ్గుతోందని దశాబ్దాలుగా పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వడం లేదని బుధవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో బిజెపి పార్టీకి రాష్ట్ర కార్యాలయం సెక్రెటరీ ఉమాశంకర్ రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బిజెపి పార్టీలో దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేశామన్నారు. బండారు దత్తాత్రేయ, ఏలే నరేంద్ర నాయకత్వంలో అనేక ఎన్నికలలో చురుగ్గా పనిచేసే పార్టీ విజయానికి తీవ్రంగా కృషి చేశామన్నారు. ఇటీవల కాలంలో పార్టీలో సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహారాలు కొనసాగుతున్నాయని వాటిని తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పటిష్టత కోసం అన్ని వదిలేసి పార్టీ నిర్మాణం అభివృద్ధిపైనే దృష్టి పెట్టి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు లేకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా జనాభాలో 50% పైగా ఉన్న బీసీలను పార్టీ పూర్తిగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మాభిమానం ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా పార్టీ వ్యవహారాలు కొనసాగుతున్న నేపథ్యంలో తాము పార్టీలో ఇమడలేక రాజీనామా చేశామని తెలిపారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం : ఉప్పల



రామంతాపూర్‌లో వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉప్పల శ్రీనివాసగుప్త తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడుతాయని ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య పెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైశ్య పెడరేషన ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పేదలకు తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. వేసవిలో రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించాంచారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభు పాండయ్యగుప్త, కార్యదర్శి కొత్తపల్లి రమేష్‌గుప్త, కోశాధికారి శ్రవన్‌కుమార్‌గుప్త, సహాయ కోశాధికారి పూరే నగేష్‌గుప్త, చైర్మన్ బోనగిరి శ్రీనివాసులు గుప్త, సింగిరికొండ నరసింహా, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్‌గుప్త, మంజునాధగుప్త, పలువురు ఆర్య వైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

### -ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసూదన్‌రావు



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తిమ్మరాజు మధుసూదన్‌రావును సన్మానించిన పూర్వ విద్యార్థులు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** పూర్వ విద్యార్థులకు తమ పిల్లలకు విలువలతో కూడిన విద్యలను అభ్యసింపజేస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఓల్డ్ బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తిమ్మరాజు మధుసూదన్‌రావు పిలుపునిచ్చారు. దాదాపు 35-40 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నందిగామ దగ్గరలోని చింతలపాడు ప్రాంతంలో తాను ట్యూషన్ల ద్వారా విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి మధుసూదన్‌రావును ఘనంగా సన్మానించారు. చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన మధుసూదన్‌రావును నాటి 1987-88 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆవుల శ్రీనివాస్, శ్రీధర్, జె.శ్రీనివాస్, రామకృష్ణ, రాజ్యలక్ష్మి, మాధురీ లత, రేణుక, నటరాజ్, జ్యోతి, అన్నపూర్ణ, నాగేశ్వర్‌రావు తదితరులు కృతజ్ఞతాపూర్వకంగా సత్కరించారు. అనంతరం మధుసూదన్‌రావు మాట్లాడుతూ కాల చక్రంలో ఏళ్లకు ఏళ్లు గడుస్తున్నా గుర్తుంచుకొని మరీ పూర్వ అధ్యాపకులను సన్మానించడం సంతోషానిచ్చిందని అన్నారు. గురువులకు, విద్యార్థుల అనుబంధం గొప్పదని నిరూపించిన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంసించారు. తమ లాగే పిల్లలకు కూడా క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవాన్ని నేర్పితే సమాజంలో విలువలను పరిరక్షించినట్లవుతారని ఆయన అన్నారు